... Enter to Learn ... ... Leave to Serve ...
AKVK JUNIOR, DEGREE & P.G. COLLEGE
PRIVATE UNAIDED COLLEGE
బస్సు సౌకర్యం కలదు
హాస్టల్ వసతి కలదు
ఇంటర్మీడియట్ కోర్సులు: M.P.C, Bi.P.C, M.E.C, C.E.C, H.E.C, M.L.T
డిగ్రీ కోర్సులు: B.Sc, B.Com, B.C.A, B.A
పి.జి. కోర్సులు: M.Sc, M.Com
ADMISSIONS OPEN
ANU డిస్టెన్స్ ఎడ్యుకేషన్ స్టడీ సెంటర్ కలదు
For More Details: Near RTC Bus Stand, Anjaiah Road, Ongole
CELL : 833104 1187, 833104 1188, 833104 1189

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మే : 16 గురువారం సంపుటి : 28 సంచిక : 120

# పేట్రేగిపోతున్న మట్టి మాఫియా

## - అంతా మా ఇష్టం అనే తరహాలో వ్యవహరిస్తున్న మట్టి మాఫియా





అగ్ని న్యూస్,గిద్దలూరు: మండలంలోని రెడ్డిచెర్ల గ్రామం రెడ్డి చర్ల చెరువులో మట్టి మాఫియా విచ్చలవిడిగా చెలరేగిపోతోంది. తెల్లవారు జాము నుండి ఇష్టారాజ్యంగా చెరువులోని మట్టిని పొలాలకు, ఇటుకుల బట్టీలకు తరలిస్తున్నారు.ఎన్నికలు ముగిసిన అధికారులు అటు ఇరిగేషన్ వారు, రెవిన్యూ శాఖ ఎవరు గానీ పట్టించుకున్న దాఖలాలు లేవు. మమ్మల్ని ఆపేదెవరు అన్న విధంగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న శైలి గతంలో మైనింగ్ ఏడి దెబ్బకు భయపడేవారు. వారు విదించే జరిమానా దెబ్బకు మట్టి మాఫియా బెంబేలెత్తిపోయేవారు

### మట్టి మాఫియా ఆగడాలకు అడ్డేది ?

మరి ఇప్పుడు ఏ అధికారి పట్టించుకోకపోవడంతో అంతా మనదే రాజ్యం అన్న విధంగా మట్టి మాఫియా తయారైంది. వీరికి ఎవరైనా బడా బాబు ల సహకారం ఉందా! ముందే రెడ్డిచర్ల చెరువులో నీళ్లు లేక తీవ్ర ఇబ్బం దులు పడుతున్న రైతులు ఇప్పుడు చెరువులోని మట్టి తీయడం వల్ల వచ్చే కొద్దిపాటి నీళ్లు కూడా ఇంకిపోతాయని, మమ్మల్ని ఆపేదెవరు అన్న విధంగా మట్టి మాఫియా వారు వ్యవహ రిస్తున్నారని రైతులు గ్రామ ప్రజలు వాపోతున్నారు.

# దరిశి లో దంచి కొట్టారు...!

## - రాష్టంలో అత్యధిక పోలింగ్ నమోదు



అగ్ని న్యూస్, ఒంగోలు: ఏపీలో అత్యధికంగా ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గంలో 90.91శాతం పోలింగ్ నమోదైంది. ఎంపీ స్థానాల్లో అత్యధికంగా ఒంగోలులో 87.06 శాతం నమోదు అయింది. దర్శి నియోజకవర్గ పరిధిలోని తాళ్లూరు, దొనకొండ, ముండ్లమూరు, తాళ్లూరు మండలాల్లో 90 శాతానికి పైగా పోలింగ్ శాతం నమోదుకాగా, దర్శిలో మాత్రం 90 శాతం లోపు నమోదైంది. నియోజకవర్గంలో మొత్తం 2,26,370 మంది ఓటర్లు ఉండగా 91 శాతం మేర 2,05,993 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు.గత రెండు ఎన్నికలు 2014లో 88 శాతం, 2019లో 90.38 శాతం కంటే ఈసారి అధికంగా నమోదైంది. 2లో

# రోడ్డు ప్రమాదం

## ఇరువురు విద్యార్థులకు గాయాలు

### - టీడీపీ పట్టణ అధ్యక్షుడు మౌలాలి కి గాయాలు



అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం - వినుకొండ రోడ్డు లోని ఏవన్ గ్లోబల్ కాలేజీ వద్ద బుధవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మార్కాపురం తెదేపా పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి కారు ముందు వెలుతున్న బైక్ ను ఢీ కొట్టింది. 2లో

# దరిశి లో దంచి కొట్టారు...!

**మొదటి పేజి తరువాయి**

## ఒంగోలు పార్లమెంట్ పరిధిలో 87.17 శాతం

ప్రకాశం జిల్లాలో ఒంగోలు పార్ల మెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవ ర్గాలతో పాటు, సంతనూతలపాడు నియోజకవర్గం ఉంది. ఒంగోలు పార్లమెంట్ పరిధిలో 16,07,832 మంది ఓటర్లు ఉండగాబీ అందులో 8,02,483 మంది పురుషులు, 8,05,242 మంది మహిళలు, 107 మంది ఇతరులు. వీరిలో 14,01,614 మంది ఓటు హక్కు వినియోగించు కోవడంతో 87.17 శాతం పోలింగ్ నమోదైంది అందులో 7,00,983 మంది పురు షులు, 7,00,565 మంది మహిళలు, ఇతరులు 66 మంది ఇతరు లున్నారు.

## రోడ్డు ప్రమాదం ఇరువురు విద్యార్థులకు గాయాలు

**మొదటి పేజి తరువాయి**

ఈ ప్రమాదం లో కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు గాయపడ్డారు. కాగా కారు లో ఉన్న డాక్టర్ మౌలాలి కి కూడా తీవ్ర గాయాలయ్యాయి.అడ్డుగా వచ్చిన వాహనాన్ని తప్పించే క్రమంలో డివైడర్ ని ఢీ కొట్టిన కారు అదుపుతప్పి బైక్ ను ఢి కొట్టినట్లు స్థానికులు చెబుతున్నారు. విద్యార్థులను హుటాహుటిన స్థానిక ఓబుల్ రెడ్డి వైద్యశాలకు తరలించారు.మౌలాలి కాలుకు బలమైన దెబ్బ తగలడం తో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించారు.

# నాసిరకం ఐస్ క్రీమ్ విక్రయాల పై విచారణ



అగ్ని న్యూస్, పొదిలి:పొదిలి లో నాసిరకం ఐస్ క్రిమ్ తిని అనారోగ్యానికి గురయ్యారన్న సంఘటనపై జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ నరసింహుడు స్దానిక పోలీస్ స్టేషన్లో విచారణ జరిపారు.మార్కాపురంకు చెందిన అమ్మ ఫూడ్ సంబంధించిన బ్లుబెల్స్ పేరుతో ఐస్ క్రిమ్ విక్రయాలు జరుపుతున్నట్లు గుర్తించినట్లు ఫుడ్ ఇన్స్పెక్టర్ తెలిపారు.ఐస్ క్రీం తయారిదారుపై,విక్రయించిన వారిపై కేసులు నమోదు చేస్తామని,వినియోగదారులు తప్పనిసరిగాఎక్స్పైరీ డేట్,మ్యానుఫ్యాక్చరింగ్ డేట్ తప్పనిసరిగా పరిశీలించాలని ఆయన కొరారు.

# అక్రమ మద్యం స్వాదీనం




అగ్ని న్యూస్,కొమరోలు: మండల కేంద్రము కొమరోలు పట్టణంలో అక్రమంగా అమ్ముతున్న 33 (750 యంయల్) బాటిల్స్ మద్యాన్ని కొమరోలు ఎస్ఐ మధుసూదన్, వారి సిబ్బంది బుధవారం స్వాదీనం చేసుకున్నారు.బాటిల్స్ తో పాటు ఒక వ్యక్తిని అదుపులో తీసుకున్నాం అని పోలీసులు తెలిపారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అక్రమ మద్యం సరఫరా చేసినా, కొనుగోలు చేసిన కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు.

# యర్రగొండపాలెం తహశీల్దార్ కు గాయాలు



అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండలంలోని కుంట వద్ద బుధవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.కారులో ప్రయాణిస్తున్న యర్రగొండపాలెం తహసీల్దార్ నాయక్, సర్వేయర్ దిలీప్, సిబ్బందికి స్వల్పగాయాలు అయ్యాయి. క్షతగాత్రులనుమార్కాపురం జిల్లా వైద్యశాలకు తరలించారు. కాగా కారు ముందు భాగం నుజ్జు నుజ్జు అయింది.



# అర్ధరాత్రి ఆలయంలో వింత శబ్దాలు

### - గుప్త నిధుల కోసం నంది విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులు

అగ్ని న్యూస్, కంభం: గ్రామంలోని ఆలయం నుంచి అర్ధరాత్రి వింత శబ్దాలు రావడం మొదలయ్యాయి. స్థానికులకు అవి వినిపించినా.. ఏమాత్రం పట్టించుకోలేదు. ఇక పూజారి ప్రతి రోజూలానే తెల్లారి గుడికెళ్లేసరికి.. అక్కడ కనిపించిన సీన్‌తో దెబ్బకు అవాక్కయ్యాడు. వివరాల్లోకి వెళితే,బేస్తవారిపేట మండలం మోక్షగుండంలో పురాతన ముక్తేశ్వరాలయం ఒకటి ఉంది. శనివారం అర్ధరాత్రి ఆ ఆలయంలోకి గుర్తుతెలియని వ్యక్తులు చొరబడ్డారు.ఆలయ ప్రాంగణంలోని నంది విగ్రహాన్ని పెకలించి.. దాని కింద గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపారు. ఉదయాన్నే పూజారి ఆలయానికి వెళ్లి చూడగా.. అక్కడ కనిపించిన దృశ్యానికి దెబ్బకు షాక్ అయ్యాడు.గుప్త నిధుల కోసం ఎవరో ఇలా చేశారని గుర్తించి వెంటనే ఆలయ కమిటీ సభ్యులకు సమాచారం అందించాడు. కాగా, ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు రంగంలోకి దిగి.. దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ఆలయంలో ఇలా గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిగినట్టు తెలిసి.. అది ఆ నోటా.. ఈ నోటా పాకడంతో స్థానికంగా కలకలం రేపింది.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఓటు హక్కు వినియోగించుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు



### - బిజెపి మార్కాపురం అసెంబ్లీ ఇన్చార్జి పి వి కృష్ణారావు

అగ్ని న్యూస్,మార్కాపురం: ఓటు హక్కు వినియోగించుకున్న ప్రతి ఒక్కరికి బిజెపి మార్కాపురం అసెంబ్లీ ఇన్చార్జి పి వి కృష్ణారావు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిన మార్కాపురం నియోజకవర్గ ఓటర్లకు ఆయన అభినందనలు తెలియజేశారు.ఎండను సైతం లెక్కచేయకుండా ప్రజాస్వామ్య పరిరక్షణకు సైనికుడిలా ఉద్యమించిన ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు, గెలుపోవటములతో నిమిత్తం లేకుండా ప్రజలకు సేవ చేయడంలో ఎన్డీఏ సర్కార్ నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## బీజేపీ కార్య కర్త సురేష్ ను పరామర్శించిన బీజేపీ నాయకులు




అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణ శివారు ప్రాంతమైన ఎరుకల కాలనీ కి చెందిన భారతీయ జనతా పార్టీ కార్య కర్త సురేష్ పై అదే కాలనీ కి చెందిన కొంత మంది దాడికి పాల్పడగా స్థానికులు కొందరు ఆయనను ప్రభుత్వ వైద్యశాల చేర్పించారు. ఈ విషయం తెలుసుకున్న బిజెపి నాయకులు వైద్యశాలలో చికిత్స పొందుతున్న సురేష్ ను పరామర్శించారు. దాడి కి గల కారణాలు, పరిస్థితులని జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్,పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు యం వి రమణ,నియోజక వర్గ ఎస్సీ మోర్చ ఇంఛార్జి బండారి జయ ప్రసాద్,పట్టణ కార్యదర్శి బాజీ పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని ధైర్యం చెప్పారు. తక్షణమే భౌతిక దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను కోరడం జరుగుతుందని అంతే కాకుండా ఈ సంఘటనను జిల్లా పార్టీ ,రాష్ట్ర అధ్యక్షులు దృష్టికి తీసుకువెళ్లి దాడికి పాల్పడిన వారి కి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరతామన్నారు. అంతే కాకుండా మరలా ఏ కార్యకర్త మీద దాడులు జరగకుండా సంబంధిత శాఖాధికారులను కోరుతామని తెలిపారు.

## ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపించాలి



అగ్ని న్యూస్, గిద్దలూరు: పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పట్టణ వాహన చోదకులు, ప్రజలు వాపోతున్నారు. మున్సిపల్ సిబ్బంది, పోలీస్ శాఖ సమన్వయంగా ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



## తిరుమలలో మరోసారి చిరుత కలకలం

అగ్ని న్యూస్, తిరుపతి:తిరుమలలో మరోసారి చిరుత కలకలం రేగింది. తిరుపతి నుంచి తిరుమలకు వెళ్లే ఘాట్ రోడ్డులో చిరుత కనిపించింది. తెల్లవారుజామున భక్తుల కారుకు అడ్డుగా వచ్చింది. దీనికి సంబంధించిన దృశ్యాలు సమీపంలోని సీసీ కెమెరా లో రికార్డయ్యాయి.



## వైసిపి నాయకుల పై దాడులకు తెగబడుతున్న టిడిపి

### - యర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ ఆరోపణలు

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: మండల లోని వాదంపల్లి గ్రామంలో టిడిపి ఓడిపోతుందన్న భయంతో వైసిపి కార్యకర్తలపై టిడిపి నాయకులు,కార్యకర్తలు దాడులు చేస్తున్నారు అని యర్రగొండపాలెం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ ఆరోపణలు చేశారు.బుధవారం ఆయన మార్కాపురం పట్టణంలోని జిల్లా ప్రభుత్వ వైద్యాశాలలో చికిత్స పొందుతున్న వైసిపి కార్యకర్తలు కన్నెబోయిన సాయి, వెంకటేశ్వర్లు ను పరామర్శించి వారి యోక్షేమాలను అడిగి తెలుసుకొని, వైద్య ఖర్చుల నిమిత్తం కొంత ఆర్థిక సహాయం చేశారు.వైసిపి గెలుపును ఎవరూ ఆపలేరని,టిడిపి ఓటమిని ఒప్పుకోక తప్పదని హెచ్చరించారు.తాటిపర్తి తో పాటు వైసిపి నాయకులు, మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
BALAJI INN
A.C DINING HALL




KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET WE FOLLOW STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appointed Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt) A.P - 523316)
www.kamalaeducation.org







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)